


# వార్త మిర్రర్

శనివారం,
నవంబర్ 5, 2022

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-





## ఢిల్లీ లిక్కర్ కేసులో 'పెద్దలు'

న్యూఢిల్లీ, నవంబరు 4: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో పెద్ద వ్యక్తుల ప్రమేయం ఉందని సీబీఐ స్పష్టం చేసింది. ఈ కేసులో రిమాండ్‌లో ఉన్న బోయినపల్లి అభిషేక్‌రావు సాక్ష్యాధారాలను తారుమారు చేయగల వ్యక్తి అని తెలిపింది. అభిషేక్ బెయిలు పిటిషన్‌పై ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా సీబీఐ ఈ మేరకు వాదనలు వినిపించింది. బెయిలు పిటిషన్‌పై జడ్జి ఎంకే నాగ్‌పాల్ విచారణ జరిపారు. సీబీఐ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. "ఆయన చాలా ప్రభావితం చేయగల వ్యక్తి. ఇది హై ప్రొఫైల్ కేసు. ఇందులో పెద్ద పెద్ద వ్యక్తుల ప్రమేయం ఉంది. అభిషేక్ కచ్చితంగా దర్యాప్తును ప్రభావితం చేయగలరు. సా?క్ష్యాధారాలను తారుమారు చేయగలరు. కాబట్టి బెయిల్ ఇవ్వొద్దు" అని విజ్ఞప్తి చేశారు. అభిషేక్ తరఫు న్యాయవాదులు వాదిస్తూ.. ఎఫ్ఐఆర్‌లో అభిషేక్ పేరు లేదని, అయినా గత నెల 22 నుంచి ఈ నెల 9 వరకు చాలా సార్లు విచారించిన సీబీఐ, చివరికి 9న అరెస్టు చేసిందని గుర్తుచేశారు. వాంగ్మూలం ఇచ్చిన తర్వాత కేసు దర్యాప్తులో ఎటువంటి మార్పు లేదని, జ్యుడీషియల్ కస్టడీ అవసరం లేదని పేర్కొన్నారు.

## నిందితులను రక్షించడానికే..



న్యూఢిల్లీ, నవంబరు 4 : తెలంగాణలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో నిందితులను రక్షించడానికే దర్యాప్తుపై స్టే కోరుతూ హైకోర్టులో బీజేపీ పిటిషన్ దాఖలు చేసిందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఈ కేసులో రిమాండ్‌కు అనుమతిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నిందితులు రామచంద్ర భారతి, నందుకుమార్, సింహయాజి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా... దర్యాప్తుపై స్టే కోరుతూ ఒక రాజకీయ పార్టీ పిటిషన్ దాఖలు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అలాంటి పిటిషన్‌ను హైకోర్టు విచారణకు ఎలా స్వీకరించిందని ధర్మాసనం ప్రశ్నించింది. తాము దాఖలు చేయలేదని నిందితుల తరఫున సీనియర్ న్యాయవాది కేవీ విశ్వనాథన్ చెప్పారు. ఒక రాజకీయ పార్టీ దాఖలు చేసిందని, దానితో తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. సంబంధం లేని విషయంలో తాము ఎందుకు ఇబ్బందిపడాలని అన్నారు. దీనికి ధర్మాసనం.. "లోకస్ స్టాండీపై హైకోర్టు ప్రశ్నించాల్సింది. ఒక రాజకీయ పార్టీ పిటిషన్ దాఖలు చేస్తే విచారించాల్సిన అవసరం హైకోర్టుకు ఏముంది" అని వ్యాఖ్యానించింది. ఆ పిటిషన్‌తో తమకు సంబంధం లేదని పదేపదే తెలిపిన విశ్వనాథన్.. ఎవరో పిటిషన్ దాఖలు చేస్తే తమను ఎందుకు నిందిస్తున్నారని అడిగారు. తాము అరెస్టు కాక ముందు ఆ పిటిషన్‌ను దాఖలు చేశారని, అందులో తాము పార్టీగా కూడా లేమని వివరించారు. దీనికి ధర్మాసనం.. "మీ రక్షణ కోసమే పిటిషన్ దాఖలు చేశార"ని గుర్తుచేసింది. ఈ సమయంలో.. "కోర్టును ఆశ్రయించడానికి వాళ్లెవరు? (బీజేపీ నేతలు)" అని లూథ్రా ప్రశ్నించారు. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం.. తదుపరి విచారణను 7వ తేదీకి వాయిదా వేసింది. నిందితులు దాఖలు చేసుకున్న పిటిషన్లను మెరిట్స్ ఆధారంగా విచారించాలని ఆదేశిస్తూ ట్రయల్ కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సమయంలో.. ట్రయల్ కోర్టులో తాము దాఖలు చేసిన రిమాండ్ అప్లికేషన్‌ను కూడా పరిశీలించాల్సిందిగా ట్రయల్ కోర్టుకు ఆదేశించాలని లూథ్రా పదేపదే విజ్ఞప్తి చేశారు. "ఇలా పదేపదే విజ్ఞప్తి చేస్తే నిందితులకు బెయిల్ ఇచ్చేస్తాం" అని ధర్మాసనం హెచ్చరించింది. "నగదు స్వాధీనం అయిన ట్రాప్ కేసుల్లో కూడా అదే రోజు బెయిల్ ఇస్తున్నారు కదా?" అని వ్యాఖ్యానించింది. దీనికి లూథ్రా.. దర్యాప్తుపై స్టే కోరుతూ కొంత మంది హైకోర్టును ఆశ్రయించారని, ఆ కేసు ఇంకా పెండింగ్‌లో ఉందని తెలిపారు. నిందితుల రిమాండ్‌కు అనుమతిస్తూ హైకోర్టు అనుమతించిందని వివరించారు. ఈ దశలో జోక్యం చేసుకున్న ధర్మాసనం.. "ట్రాప్ కేసుల్లో సాధారణంగా అదేరోజు విడుదల చేస్తారు. డబ్బు కూడా స్వాధీనం కాలేదుకదా" అని వ్యాఖ్యానించింది. నేరం చేశారని భావిస్తే పోలీసులు అరెస్టు చేయవచ్చని లూథ్రా వాదించారు. దర్యాప్తుపై స్టే విధించి తమ చేతులు కట్టివేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. "హైకోర్టులో శుక్రవారం కేసు విచారణకు ఉంది కదా? అక్కడేం జరిగింది" అని ధర్మాసనం ఆరా తీసింది. బెయిల్ పిటిషన్ దాఖలు చేశారని, 7న విచారణకు వస్తున్నాయని లూథ్రా తెలిపారు.





## వెలుగు లోకి టిఆర్ఎస్ నేత రాసలీలల బాగోతం!

- వార్త మిర్రర్ చేతిలో పూర్తి ఆధారాలు
- బాధిత మహిళతో తెరాస నేత నగ్న ఫోటోలు
- సంక్షేమ పథకాలను ఆశ చూపి మహిళలకు వల వేస్తున్న ఎంపీపీ భర్త
- గతంలో బ్యాంకు ఉద్యోగిగా కోటి రూపాయల అవినీతి
- 5 ఎకరాల ప్రభుత్వ స్థలం ఆక్రమణ...
- అనుచరుడితో కలిసి రియల్ వెంచర్ ఏర్పాటు
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడి అక్రమాలివే
- రాస లీలల బాగోతం... భూకబ్జా ఆరోపణల
- నేపథ్యంలో ఆ నాయకుడిపై చర్యలు ఉంటాయా?


రేపటి సంచికలో
పూర్తి ఆధారాలు, ఫొటోలతో కథనం


# పోలింగ్ స్టేషన్లో కనీస సౌకర్యాలు నిల్

**గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడ్డ ఓటర్లు.. మంచి నీటి వసతి కూడా కల్పించని ఎన్నికల అధికారులు**

**ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించిన నిధులు ఏమైనట్టు**

**నారాయణపురం మండల పరిధిలోని ఏ బూతులో చూసినా ఇదే సీన్**

**ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వ పాఠశాలలలో అధికారులు కోసం సౌకర్యాల కల్పన**

**హవ్వ... పోలింగ్ ముగియగానే ఫ్యాన్లు లైట్ల తొలగింపు**





( వార్త మిర్రర్ ప్రతినిధి )

మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడిన ఓటర్లకు కనీసం మంచినీటి వసతిని కల్పించే నాథు%ఎవ% లేకుండా పోయాడని సంస్థాన్ నారాయణపురం మండలం వాసులు మండిపడుతున్నారు. మధ్యాహ్నం తర్వాత పోలింగ్ ఊపందుకోవడంతో, ఒక్కొక్కరూ క్యూ లైన్ లలో రెండు నుంచి మూడు వేసి గంటల పాటు నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే, క్యూలైన్లలో నిలబడిన ఓటర్ల కోసం పోలింగ్ బూతుల వద్ద కనీసం మంచినీటి వసతిని కల్పించకపోవడం పై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అని ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నప్పటికీ, ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తున్న వారు వాటిని దేనికోసం వినియోగిస్తున్నారు అర్థం కాని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. ఇక నారాయణపురం మండల వ్యాప్తంగా మునుగోడు ఉప ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా మొత్తం 54 పోలింగ్ కేంద్రాలలో ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు ఇతర పోలింగ్ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేయడం జరిగింది. లైట్లు లేని దగ్గర కొత్త లైట్లు, అలాగే ఫ్యాన్లు లేని దగ్గర కొత్త ఫ్యాన్లను బిగించడం జరిగింది. పోలింగ్ సిబ్బంది ఒకరోజు ముందుగానే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు కాబట్టి రాత్రి సమయాల్లో అక్కడే ఉండాల్సి వస్తున్నందున కావలసిన లైట్ల ఏర్పాట్లు చేశారు.. స్థానికంగానే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు భోజన సదుపాయాలు కల్పించడం జరిగింది. ఇంతవరకు అంతా బాగానే ఉంది. కానీ ఎన్నికలు ముగియగానే రెవెన్యూ సిబ్బంది బిగించిన లైట్లు ఫ్యాన్లు అన్ని తొలగించుకొని పోవడమే విడ్డూరంగా ఉంది. ప్రతిసారి ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్నికల ఏర్పాట్ల నిమిత్తము ప్రభుత్వం కొంత నిధులు వెచ్చిస్తుంది. అదేవిధంగా ఈసారి కూడా ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన స్థానిక ఎమ్మార్వోలకు ఈ బాధ్యతలను అప్పగించింది. కానీ నారాయణపురం మండలం వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసినటువంటి కనీస మౌలిక వసతులను తిరిగి తొలగించడమే ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.నారాయణపూర్ మండల వ్యాప్తంగా నూతనంగా ఏర్పడినటువంటి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నచిన్న తండాలలో ఉన్నటువంటి స్కూళ్లలో అసలే అరకొర సౌకర్యాలు ఉన్నాయి. కనీసం ఎన్నికల పుణ్యమా అని కాసిన్ని సౌకర్యాలు వచ్చాయని అనుకునే లోపే రెవిన్యూ అధికారులు ఈ తతంగానికి దిగడంపై స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్కూళ్లలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన కనీస వసతులు తిరిగి యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల భవనాలలో ట్యూబ్ లైట్లు ఫ్యాన్లను తిరిగి బిగించాలని లేకపోతే తాము ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.


దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

**వార్త మిర్రర్ న్యూస్ ఛానల్**

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ
919949222450

# మునుగోడులో గెలుపు టిఆర్ఎస్ పార్టీదే



మిర్యాలగూడ వార్త మిర్రర్ : ఢిల్లీ నేతల దురాగతానికి, అహంకారానికి, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవానికి మధ్య జరిగిన మునుగోడు ఉప ఎన్నిక పోరులో గెలుపు మనదేనని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి యొక్క కారు గుర్తుపై ఓటేసిన ఓటర్ మహాశయులకు భాస్కర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా, ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం గత నెల రోజుల నుంచి అవిశ్రాంతంగా అకుంఠిత దీక్షతో తెలంగాణ ఇంటి పార్టీ అయినటువంటి టీఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ఓటర్లను చైతన్యపరిచిన పార్టీ శ్రేణులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రూ.18,000 కోట్ల కాంట్రాక్టర్ కోసం బీజేపీ పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భాస్కర్ రావు తెలిపారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నేతల వద్ద తాకట్టు పెట్టిన రాజ్ గోపాల్ రెడ్డి ఈ ఉప ఎన్నికలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ పార్టీకే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా మారిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని, అభివృద్ధి పథంలో మరింత ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. మునుగోడును దత్తత తీసుకున్న మంత్రి కేటీఆర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఉప ఎన్నికల కోసం గత నెల రోజులుగా పార్టీ తరఫున అవిశ్రాంతంగా శ్రమించిన ప్రతీ ఒక్క నాయకునికి, కార్యకర్తకి, పార్టీ శ్రేణులందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి వచ్చి మరీ మునుగోడులో స్థానికంగా ఉంటూ టీఆర్ఎస్ సుపరిపాలనను అక్కడి ప్రజలకు వివరించి పార్టీ గెలుపు కోసం పనిచేసిన ఇంఛార్జీలకు, వారితో వచ్చిన కార్యకర్తలకి నాయకులకి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకారం అందించిన సోషల్ మీడియా వారియర్లకు సైతం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఛైర్మన్ లోక బాపురెడ్డి



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 04 : జగిత్యాల జిల్లా కథలపూర్ మండలంలోని కథలపూర్,దుంపేట్,దూలూరు,సిరికొండ,తక్కళ్ళ పల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం & ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఛైర్మెన్ లోక బాపురెడ్డి.సందర్భంగా లోక బాపురెడ్డి.మాట్లాడుతూ.ముఖ్యమంత్రి కేసీఆర్. నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు సకాలంలో ఎరువులు, సకాలంలో విత్తనాలు, రైతుకు పెట్టుబడి సహాయంగా రైతు బంధు పథకం ద్వారా వారి ఖాతాలో నగదు జమ చేసిందని,గత ప్రభుత్వాల వల్ల రైతాంగం చాలా నష్టపోయిందని మరి మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతే రాజుగా చూడాలని వారు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చి పెట్టుబడి సహాయం కింద రైతుబంధు మరియు రైతు బీమా రైతులకు ఉచిత 24 గంటల కరెంటు మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకవచ్చిందని అన్నారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లు మరియు పాక్స్ సెంటర్లలో ధాన్యాన్ని అమ్మాలని గ్రేడు ఏ రకం ధాన్యానికి 2060 రూపాయల మద్దతు ధర ఇస్తుందని, సాధారణ రకం 2040 రూపాయల మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని లోక బాపు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ వర్దినేని నాగేశ్వర్ రావు,వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నాంపెల్లి లింబాద్రి,ప్యాక్స్ చైర్మన్ చుక్క దేవరాజం,ప్యాక్స్ వైస్ చైర్మన్స్ మిట్ట పెల్లి లక్ష్మీ గంగ రెడ్డి,బత్తుల బత్తుల నరేష్, సర్పంచులు కంటే నీరజ సత్యనారాయణ, అంబటి లత పురుషోత్తం,దయ్య నర్సయ్య,గండ్ల విన స్వామి, మొలిగే లక్ష్మీ శ్రీనివాస్,ఎంపీటీసీలు గసికంటి లత వేణు,మాల్యాల రమేష్, దొప్పల హైమవతి జలెందర్,జిల్లా రాజు లక్ష్మీ, కో ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ,డైరెక్టర్లు గుండారపు గంగాధర్, తీపిరెడ్డి శ్రీకాంత్,పరుశారం నాయక్,జిల్లా వేణుగోపాల్,మేడి పెల్లి రాజా రెడ్డి, వసంత నరేంధర్,బి ఆర్ ఎస్ పార్టీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు గడిలా గంగ ప్రసాద్,కల్లెడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అడబిడ్డలకు కళ్యాణాలక్ష్మి పథకం ఒక వరం: ఎమ్మెల్యే చల్లా

### కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా



పరకాల : వార్త మిర్రర్ : పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలంలోని పలు గ్రామంలోని 118 మంది లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండ లోని ఆయన నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ... గతంలో వ్యవసాయం దండగ నుండి నేడు వ్యవసాయం పండుగ లాగా చేస్తున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అని, రైతులకు అండగా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మన్నారు. రైతుల కోసం సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. మహిళల సంరక్షణ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.పేదింటి అడబిడ్డలకు కళ్యాణాలక్ష్మి పథకం ఒక వరంమాన్నారు. దళిత బంధు పథకం ద్వారా దళిత కుటుంబంలో వెలుగు నింపిన నేత ముఖ్యమంత్రి కేసీఆర్, నిరుపేద కుటుంబానికి వారి సొంత స్థలంలో డబుల్ బెడ్ రూమ్ పథకం ద్వారా రూ:3,00,000 /- అందిస్తామాన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, నాయకులు, అధికారులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు తెరాస రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 04 : మెట్‌పల్లి మండలం విట్టంపేట్ మెట్లచిట్టాపూర్, జగ్గసాగర్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మరియు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు బంధు పథకం ద్వారా వారి ఖాతాలో నగదు జమ చేసిందని, గత ప్రభుత్వాల వల్ల రైతాంగం చాలా నష్టపోయిందని మరి మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతే రాజుగా చూడాలని వారు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చి పెట్టుబడి సహాయం కింద రైతుబంధు మరియు రైతు బీమా రైతులకు ఉచిత 24 గంటల కరెంటు మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకవచ్చిందని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లు మరియు పాక్స్ సెంటర్లలో ధాన్యాన్ని అమ్మాలని గ్రేడు ఏ రకం ధాన్యానికి 2060 రూపాయల మద్దతు ధర ఇస్తుందని, సాధారణ రకం 2040 రూపాయల మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.




## మహనీయుడు విగ్రహాన్ని కూల్చివేసిన కిరాతకుడుని వెంటనే శిక్షించాలి

### కల్వకుర్తి కె.వి.పి.ఎస్ తాలూకా కార్యదర్శి బొల్లె జగన్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం డ్యాం రేవులపల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కల్వకుర్తి కేవీపీఎస్ తాలూకా కార్యదర్శి బొల్లె జగన్ డిమాండ్ చేశారు శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల దగ్గర రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ధరూర్ మండలం డ్యామ్ రేవులపల్లి లో అంబేద్కర్ విగ్రహం తిరిగి పున ప్రతిష్టించాలని దుండగుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చందు మానుపాడు ఆంజనేయులు బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు



## తులసి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని నార్లకుంట తండాకు చెందిన రామావత్ తులసి గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఉదయాన్నే నార్లకుంట తండాకు చేరుకొని మృతురాలు తులసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. తర్వాత జెడ్పిటిసి దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి తండాల్లో ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తండాలో మంచినీటి సౌకర్యాన్ని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచి నీటిని తాగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసి లచ్చిరానాయక్ ప్రియా రమేష్ సర్పంచ్ పూజా దేవా రైతు సమితి అధ్యక్షులు జంగయ్య ఉప సర్పంచ్ రాములు వార్డు సభ్యులు రామచందర్ శ్రీను నాయకులు హునియా ఇర్షాద్ భాస్కర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు



## బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరిన భువనగిరి టిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ : హైదరాబాద్ నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి రవీందర్ నాయక్ ఓబిసి రాష్ట్ర నాయకులు సంజయ్ రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ సుధా గాని హరి శంకర్ గౌడ్ పాల్గొన్నారు

## భారత్ జోడో యాత్రతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పీఠాలు కదులుతున్నాయి

### టిపిసిసి నెంబర్ బిర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : భారతీయులను మతతత్వ ఆజ్యం పోస్తున్న బిజెపి ప్రభుత్వం కుటుంబ పాలన అవినీతిమయమైన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నుంచి ప్రజలను జాగ్రత్తపరచడానికి భారత్ జోడోయాత్ర ప్రారంభమైందని అన్నారు. బిర్ల ఆయిలయ్య భారత్ జూడో యాత్ర తెలంగాణలో దిగ్విజయంగా సాగుతుందని కాంగ్రెస్ నాయకుల్లో కార్యకర్తల్లో జోష్ పెరిగిందని రానున్న ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు



## లియో క్లబ్ ఆఫ్ కోరుట్ల

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 04 : లియో క్లబ్ ఆఫ కోరుట్ల అధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో నివసించే నిరాశ్రయ వృద్ధులకు చలికాలం ప్రారంభమైన తరుణంలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్న సందర్భంగా వారు చలిని తట్టుకునే విధంగా ఉండడానికి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో లియో క్లబ్ మల్టిపుల్ నాయకులు జిల్లా మణిరాజ్, Dist 320G GST నాయకులు ఎండి అమేర్,శివ, ఎండి రఫీ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరిని రామచంద్రారెడ్డిని పరామర్శించిన బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కల్లూరి రామచంద్రరెడ్డి తనయుడు శ్రీపతిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించగా తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో కల్లూరి రామచంద్రరెడ్డిని పరామర్శించిన టీపీసీసీ మేంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య.విరితో పాటు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు,ఎంపిటిసిలు,పీఎస్ సీఎస్ చైర్మన్,సర్పంచులు,తదితరులు ఉన్నారు.శ్రీపతి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆత్మశాంతి చేకూరాలని కోరుకున్నారు.కల్లూరి రామచంద్రరెడ్డికి ధైర్యాన్ని నింపారు...ఈ పరామర్శలో జిల్లా నాయకుడు మధుసూదన్ రెడ్డి,యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం,ఆలేరు ఎంపీపీ అశోక్,ఆత్మకూరు ఎంపీల తండా మంగమ్మ శ్రీశైలం,ఆత్మకూరు పీఎస్ సీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య,తుర్కపల్లి మండల అధ్యక్షుడు శంకర్ నాయక్,బొమ్మలరామరం మండల అధ్యక్షుడు మల్లేష్. పాల్గొన్నారు



## పార్థివ దేవానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### పదివేల రూపాయలు హార్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో గంజి సురేష్ మరియు బాషాజి ఇద్దరు అనారోగ్యంతో పరమపదించారు వారి పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఇద్దరి కుటుంబ సభ్యులకు 10,000/-రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ G శ్రీను జెడ్పీటీసీ విజిత రెడ్డి ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు భూపతిరెడ్డి పాల్గొన్నారు

# మునుగోడు లో కాంగ్రెస్ జెండా ఎగరబోతున్నది



రంగారెడ్డి వార్త మిర్రర్ : మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరబోతున్నది అని డిసిసి మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు ఊహించిన దానికన్నా ఎక్కువ శాతం ఓట్లు పోల్ అవ్వడం సంతోషకరమైన విషయమని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు నరేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు ఆరవ తారీకు మా కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు తధ్యమని నరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు



# బొల్లంపల్లి గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభిస్తున్నాం కల్వకుర్తి ఎమ్మెల్యే

## దళిత బంధు కాలనీ ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి,దలిత బందు పథకం కింద మంజూరైన కారును లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అదేవిధంగా బొల్లంపల్లి నుంచి గనుగట్టు తండా మధ్య ఉన్న వంతన నిర్మాణాన్ని పరిశిలంచారు సంబదిత అధికారులతో మాట్లాడి నివేదిక అందజేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అపర్ణ తిరుమల్ రావు పాలక మండలి జెడ్పీటీసీ విజిత రెడ్డి ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు భూపతి రెడ్డి మాజీ ఎంపీపీ జయ ప్రకాష్ రైతు అధ్యక్షులు బాస్కర్ రావు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# ముద్విన్ కల్వర్టుకు మూడు కోట్ల రూపాయల నిధులు త్వరలో మంజూరు

## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో కలవట్ కోసం నిధులు కేటాయించిన శాసనమండలి సభ్యులు శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి శాసనమండలి సమావేశాలలో భాగంగా కడ్తాల మండలం ముద్విన్ గ్రామంలో కల్వర్టు వర్షాలకు చెడిపోయి చుట్టుపక్కల గ్రామస్తుల రాకపోకలకు చాలా సంవత్సరాలుగా ఇబ్బందులు ఏర్పడిన విషయం తెలిసి శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావనలో ముద్విన్ కల్వర్టు మరమ్మతుల గురించి ప్రస్తావించటం జరిగింది. దీనికి స్పందించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు సెక్రటరీ తమ సంబంధిత అధికారులచే కల్వర్టును పరిశీలించి .సి ఆర్ ఆర్. గ్రాంట్ 2021-22 క్రింద పరిపాలన అనుమతులకు 3 కోట్ల రూపాయల నిధులు త్వరోనే విడుదల చేయనున్నారు. దీనికి గాను మంత్రి కి ఎమ్మెల్సీ కృతజ్ఞత తెలియ జేశారు

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయోత్సవ ర్యాలీకి సిద్ధంగా ఉండాలి



రంగారెడ్డి వార్త మిర్రర్ : ఈనెల ఆరవ తారీఖున మునుగోడు ఉప ఎన్నిక కౌంటింగ్ సందర్భంగా బిజెపి కార్యకర్తలు మరియు అభిమానులు రాజగోపాల్ రెడ్డి విజయోత్సవ ర్యాలీకి సిద్ధంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షుడు కర్మికొండ అశోక్ బిజెపి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు అందరూ ఊహించినట్టుగానే రాజగోపాల్ రెడ్డి విజయం తధ్యమని అశోక్ భీమ వ్యక్తం చేశారు మునుగోడు నియోజకవర్గంలో పోలైన ఓట్ల శాతం చూస్తేనే బిజెపి గెలుపు తధ్యమని అర్థమవుతుందని అశోక్ అన్నారు



# జిమ్లా నాయక్ నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆలేరు కాంగ్రెస్ ఇంచార్జి బీర్ల ఆయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : బస్వాపురం ప్రాజెక్టు బాధితుల్లో లప్ప నాయక్ తండావాసులు 8 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో జిల్లా నాయక్ కు గుండెపోటుతో చని పోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి బీర్ల ఐలయ్య మృతదేహానికి నివాళులర్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు



# సంక్షేమ సంఘం భవనాన్ని పరిశీలించిన కార్పొరేటర్: సుజాత నాయక్

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 04 : హస్తినాపురం డివిజన్లోని గోకుల్ ఎంక్లేవ్ లో ఈరోజు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పర్యటించి అక్కడ నిర్మాణం జరుగుతున్న సంక్షేమ సంఘం భవనాన్ని పరిశీలించి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు కాలనీ అధ్యక్షుడు మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది దానికి కార్పొరేటర్ సుజాత నాయక్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రోత్సాహంతో తొందర్లోనే నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలుపడం జరిగింది .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య అసిస్టెంట్ ఇంజనీర్ హేమూ నాయక్ వర్క్ ఇన్స్పెక్టర్ జైల్ సింగ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే మంజూరు చేయాలి

## కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఎముక జంగయ్య



కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే మంజూరు చేయాలని కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ఎముక జంగయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయకుండా తాస్సారం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. శుక్రవారం కల్వకుర్తిలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 నెలల నుండి గ్రామపంచాయతీల కు రావలసిన 15 ఆర్థిక సంఘం నిధులు అకౌంట్ లో జమ కావడం లేదని అన్నారు. దీంతో గ్రామపంచాయతీ లలో అభివృద్ధి ఏ విధంగా ముందుకు సాగుతుందని ఆయన వాపోయారు .ఈ నిధుల జమ కోసం ప్రత్యేక అకౌంటు తెరిచిన ఇప్పటివరకు మోక్షం లభించడం లేదని, సర్పంచ్ ల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చం దంగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు కూడా అకౌంట్ లో జమ కావడం లేదని, దీంతో కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలు, మధ్య దిగువ గ్రామపంచాయతీల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. కరెంట్ బిల్లులు , ట్రాక్టర్ కిస్తులు, మల్టీపర్పస్ జీతాల తో పాటు తదితర ఖర్చులు నిర్వహణ భారంగా మారిందని సర్పంచ్ ఎముక జంగయ్య తెలిపారు. అలాగే గత కొన్ని నెలలుగా గ్రామ పంచాయతీలకు సంబంధించిన పలు అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంపై సవితి తల్లి ప్రేమను వలకబోస్తుందని ఇందుకు నిదర్శనం గ్రామపంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేయకపోవడమే కారణ మన్నారు. కేంద్ర ప్రభుత్వం సర్పంచ్ ల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడేనాడి , వెంటనే పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు పరచాలని సూచించారు .లేదంటే సర్పంచుల అగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని సర్పంచ్ ఎముక జంగయ్య హెచ్చరించారు.

# మాలధారణ స్వాములకు నిరంతర అన్న ప్రసాద వితరణ

మిర్యాలగూడ వార్త మిర్రర్ :ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ అద్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం మాలధారులకు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ 5వ రోజు కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని అయ్యప్ప స్వామీ పూజా కార్యక్రమం అనంతరం బిక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు నాయక్, రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పులి జగదీష్, మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, మదార్ బాబా, యడవల్లి శ్రీనివాస్ రెడ్డి, తెరాస పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు బారెడ్డి అశోక్ రెడ్డి, శంఖర్ నాయక్, సైదా నాయక్, ఫౌండేషన్ సభ్యులు తిరుమలగిరి వజ్రం, ఏలుగుబెల్లీ నాగరాజు, ఘంట శ్రవణ్ రెడ్డి, నల్లగంతుల నాగభూషణం, చిరుమామిళ్ళ వేణు, పద్మయ్య, గురు స్వాములు పాల్గొన్నారు.



# బీసీ ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి



మిర్యాలగూడ వార్త మిర్రర్ : బీసీ ఉద్యోగ ,ఉపాధ్యాయ సంఘాలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బీసీ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల కె గుర్తింపు ఇచ్చి ప్రత్యేక సెలవులు కేటాయించిన ప్రభుత్వం బీసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను విస్మరించడం శోచనీయం అని అన్నారు.రాష్టం లో బీసీ ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రత్యేక సమస్యల పరిష్కారం కొరకు ఆయా సంఘాలు పని చేస్తున్నాయని అన్నారు.తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమిస్తున్న సామాజిక సంఘాలను ప్రభుత్వం పట్టించుకోక పోవడాన్ని తీవ్రంగ పరిగణిస్తున్నామన్నారు.తమ సంఘాల్లో దాదాపు లక్షన్నర పై చిలుకు ఉద్యోగులు పనిచేతున్నారని అన్నారు.ప్రాధమిక ప్రాధమికొన్నత పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పసుల కాశీ యాదవ్,కోలా సైదులు,గంగ పుత్ర సైదులు తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన14 మందికి ఆర్థిక సాయం

## టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామానికి చెందిన 14 మంది ఇటీవల మిడ్జిల్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి టీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ గ్రామములో వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి 20,000 (ఇరవై వేల రూపాయలు)ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదయ్య, మల్లేష్,సుల్తాన్,అభిలాశ్ గౌడ్, రాఘవేందర్,బాల్ చెన్నయ్య, పరంధాములు, చెన్నకేశవులు, రవి,సాయి, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబాసాహెబ్ భీం రామ్ అంబేద్కర్ విగ్రహ స్థలానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎంపీ పోతుగంటి రాములుకి వినతిపత్రం అందజేత

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకై స్థలం కేటాయించాలని స్థలాన్ని పరిశీలించడం జరిగంది. ఎమ్మెల్యే మరియు ఎంపీ కి వినతి పత్రాన్ని ఈరోజు జనరల్ బాడీ మీటింగ్ లో గతంలో తీర్మానం చేసిన కాపీ తో పాటు ఈరోజు వారికి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజా ప్రతినిదులు ఎంపీపీ అనిత విజయ్. జడ్పిటిసి అనురాధ పత్యనాయక్. ఎంపీటీసీలు సర్పంచ్లు అంబేద్కర్ యువజన నాయకులు అధ్యక్షులు వగ్గు మహేష్ .ఎం ఆర్ పి ఎస్. జిల్లా కార్యదర్శి మల్లెపోగు మల్లేష్ ప్రచార కార్యదర్శి హఫీజ్, వస్పుల రంజిత్, మీసాల రమేష్,, అశోక్ బద్రి, డోల మహేష్, మీసాల శంకర్, జంతుక రాజు, నరేందర్ నాయక్,నేనవత్ జితేందర్, వస్పుల సురేష్, జేఏసీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు





# ఉచిత వైద్య శిబిరం వలన ప్రజలకు సేవలు గోపు రమణారెడ్డి

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీకేంద్రం మోడీ దవాఖాన ఆవరణలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ మరియు బస్ ఉచిత వైద్య శిబిరం వారి సౌజన్యంతో బిజెపి రాష్ట్ర నాయకుడు గోపు రమణారెడ్డి మల్కాజ్గిరి చౌరస్తా లో ఉచిత వైద్యం శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని మల్కాజ్గిరి బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ క్యాంపులో దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు చేసి బీపీ, షుగర్ పరీక్షల నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని మోడీ దవాఖానలో మందులు కొనడం ద్వారా డబ్బులు ఆదా చేసుకోవచ్చున్నారు. దాదాపు 50 నుండి 90% అతి తక్కువ ధరలకే మందు లభిస్తున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రాథమిక దశలో రోగ నిర్ధారణ చేసుకుని వెసులుబాటు ఈ ఉచిత వైద్య శిబిరాల వల్ల లాభం చేకూరుతుందని తెలియజేశారు. నిర్వాహకులు రమణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రాలలో దాదాపు 50 నుండి 90 % అతి తక్కువ ధరలకు మందులు లభిస్తాయని ఈ ప్రాంతంలో మల్కాజ్గిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్, వినాయక నగర్ ,యాప్రాల్, మచ్చ బొల్లారం, అల్వాల్, లోతుకుంటలో జన ఔషధీ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వీకే మహేష్, నాగరాజు, సీనియర్ బిజెపి నాయకులు రాంబాబు సంతోస్ ,డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ , సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉపఎన్నికలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ప్రధాన రాజకీయ పార్టీలు



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 04 : మునుగోడు ఉప ఎన్నికలో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీ చేసి ఎన్నిక వ్యవస్థను దిగజార్చరని బీ సీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సామాన్య వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేయాలంటే భయపడే పరిస్థితులను తీసుకొచ్చారని ఆందోళన వక్తం చేశారు. మునుగుడులో బీ సీ ల జనాభా ఎక్కువ సంఖ్యలో ఉన్నా, వారికి టికెట్ ఇవ్వకుండా ప్రధాన పార్టీలు అగ్రవర్ణ ఆధిపత్యం ప్రదర్శించారని ఆరోపించారు. ఉప ఎన్నిక సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలో స్థానికేతర రాజకీయ నాయకులు మునుగోడు ను విడిచి వెల్లకుండా అక్కడే తిష్ట వేసి తమ పార్టీ కార్యకర్తలతో డబ్బు మద్యం పంచారని చెప్పారు. దాదాపు రెండు నెలలుగా మునుగుడు లోనే అధికార పార్టీ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు తిష్టవేసి ప్రజా పాలనను గాలికి వదిలేసారని దాసు సురేశ్ మండిపడ్డారు. ఉప ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ బిజెపి నాయకులు డబ్బులు మద్యం పంపిణీ చేసి ఎన్నికల వ్యవస్తను అపహస్యం చేశారని తెలిపారు ఓటర్లు తమ ఓటు హక్కును సేచ్చగా వినియోగించుకోకుండా వారిని బయభ్రాంతులకు గురి చేశారని మండిపడ్డారు.ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారిని బెదిరింపులకు గురి చేశారని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికను వెంటనే ఎన్నికల సంఘం రద్దు చేయాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు. నియోజవర్గం కానీ రాజకీయ నాయకులు మునుగోడులోనే ఉండి బహిరంగంగా డబ్బులు పంచి పెడుతున్నా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసులు కూడా ప్రేక్షకపాత్ర వహించారని ఆరోపించారు. హుజరాబాద్ ఉప ఎన్నిక కంటే మునుగోడు ఉప ఎన్నిక దేశంలోనే కాస్ట్ ఎన్నికగా నమోదయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు.

# మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం

**ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**మునుగోడులో టిఆర్ఎస్ గెలుపుతో బిజెపికి బుద్ధి చెప్తామన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి ఆమన్గల్లు లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో భారీ మెజారిటీతో టిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బీజేపీ కి సరైన బుద్ధి చెప్పబోతున్న%శీ% అని అలాగే బీజేపీ అధిష్టానం నీ మన బి.ఆర్.ఎస్ తో భూస్థాపితం చేసే సమయం దగ్గరలో ఉందని ఎమ్మెల్యే లను వంద కోట్లకు కొని నాలుగు రాష్ట్రాలను అతలాకుతలం చెద్దమనుకున్న మోడీ ప్లాన్ అట్టర్ ప్లాప్ అయ్యింది అని మునుగోడు లో ఎగిరేది గులాబి జండా అని ఎమ్మెల్యే జైపాల్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పటం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనురాధ పత్యా నాయక్. ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రేమ, జాలీ, దయ వీటి మార్గంలో నడుస్తున్న ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**విద్యా వైద్యం ఉపాధి నా లక్ష్యం**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెండున్నర నెలలోనే ఎన్నో గ్రామాలను ఎన్నో తండాలను ఎన్నో దేవాలయాలను ఎంతోమంది విద్యార్థులకు ఎంతోమంది పేదలకు వృద్ధులకు యువకులకు అండగా నిలిచిన పేద కుటుంబాలలో పెద్దకొడుకై చెల్లికి అన్నయై అమ్మమ్మకు మనవడై తాతకు మనవడై కల్వకుర్తి నియోజకవర్గం లోని గ్రామాలను తీర్చి దిద్దుతున్న మనసున్న మహారాజు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండమండలం లోని రాచూరు గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి పర్యటించారు. గ్రామములో పెద్ద ఎత్తున బ్యాండ్ మేళాలతో గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. గ్రామంలోని పాఠశాల దేవాలయాలు గ్రామ వీధులు మొత్తం గ్రామ ప్రజలతో కలిసి పర్యటించారు అనంతరం దేవాలయం దగ్గర సభ ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ని ఘనంగా సత్కరించారు. గ్రామంలోని సమస్య లు గ్రామంలోని శివాలయం, హనుమాన్ దేవాలయం , మల్లికార్జున స్వామి దేవాలయం, ఎల్లమ్మ దేవాలయం తదితర గుళ్ళకు కొబ్బరికాయ కొట్టి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ముదిరాజు సంఘం నాయకులకు కమ్యూనిటీ హాల్ను ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐక్యత చైర్మన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి తప్పకుండా సాయం చేస్తానని నిరుపేద కుటుంబాలను తప్పకుండా ఆదుకుంటానని స్వయం ఉపాధి కొరకు యువకుల కొరకు తప్పకుండా సహాయం చేస్తానని, గ్రామ అభివృద్ధికి విద్యా , వైద్యం , ఉపాధి కొరకు ఒక్కొక్క అడుగు ముందుకు వేసుకుంటూ అభివృద్ధి వైపు వెళ్దామని ఈ సందర్భంగా తెలియజేశారు . రాచూరు తండాలో హనుమాన్ గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా మొదటి విడతగా మూడు లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం తిమ్మినోన్ పల్లి గ్రామంలో ప్రతి దేవాలయానికి 50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు వార్డు మెంబర్లు దేవాలయ కమిటీ చైర్మన్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా బత్తుల పరమేశ్ గురుస్వామి



కొండ మల్లేపల్లి నవంబర్ వార్త మిర్రర్ : తెలంగాణ హనుమాన్ శక్తి జాగరణ సమితి జాతీయ అధ్యక్షులు మద్దిమడుగు పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కేతావత్ జయరాం గురుస్వామి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాయప్రోలు మురళి గురుస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర హనుమాన్ శక్తి జాగరణ సమితి కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ మల్లేపల్లి గురుస్వామి బత్తుల పరమేశ గురుస్వామి ని తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు పరమేశ గురుస్వామి మాట్లాడుతూ హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు ఎంతో అదృష్ట వంతులు మన ధర్మాన్ని మనం కాపాడుకోవాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హిందూ ధర్మంపై జరిగే దాడులను హిందూ అక్క చెల్లెలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టి హైందవ ధర్మాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరింత విస్తృతంగా ప్రచారం చేసి సాధ్యమైనంత యువతను హైందవ ధర్మం కోసం పోరాడే విధంగా తయారు చేస్తానని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త గురుస్వాములు మరియు స్వాములు మద్దిమడుగు దేవస్థాన ఈఓ,చైర్మన్,పంతులు వివిధ సంఘాల ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అర్హత పరీక్షల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి అభ్యర్థులకు న్యాయం చేయాలి



**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**

దేవరకొండ నవంబర్ 04 వార్త మిర్రర్ : ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎస్ఐ, కానిస్టేబుల్ అర్హత పరీక్షల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ దేవరకొండ ఆర్డీవో గోపిరామ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ ..ఇటీవలి కాలంలో విడుదల అయినా ఎస్ఐ, కానిస్టేబుల్ ఫలితాల్లో ప్రశ్నాపత్రంలో తప్పిదాలు ఉన్నాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఒక స్పష్టత ఇవ్వకపోవడం ద్వారా అభ్యర్థులు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఇప్పటికే నలుగురు అభ్యర్థులు ఇదే విషయంపై ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పరీక్షలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించి, అభ్యర్థులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్, ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్, డివిజన్ ఉపాధ్యక్షురాలు బాసవాడ శైలజ, మండల అధ్యక్ష కార్యదర్శులు నల్లగాసు సైదులు, పెనీవెల్లి శివ, నాయకులు నూనె హైమావతి, నేనవాట్ కిషోర్ ,జి అనిల్ పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి : టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

**ఉచిత కరెంటు బిల్లుల గురించి బిసి సంక్షేమ అధికారిని మరియు ఏఈ ని కలిసిన నాయకులు**

**రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంటు బిల్లుల గురించి స్పష్టమైన హామీ ఇవ్వాలి**



మహబూబ్నగర్, వార్త మిర్రర్ నవంబర్ 04 : మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో లక్ష్మీ నగర్ లో 3-11-2022 తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సి.దుర్గేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జాతీయ రజక సీనియర్ నాయకులు నడిమింటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు, నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజకులకు కేటాయించిన 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఆయా మండలాల కరెంటు అధికారులు ఒత్తిడి చేస్తున్నారని కట్టని పక్షంలో కనెక్షన్లు తొలగిస్తామని రజక వృత్తి దారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యుత్ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు, గోపి రజక మాట్లాడుతూ దేశంలో 18 రాష్ట్రాలలో ఎస్సీ లుగా కొనసాగుతున్న రజకులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా లబ్ది పొందుతున్నారు మరి తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న రజక కులస్తులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని 75 సం.లుగా అధికార ప్రతిపక్ష నాయకులకు మొరపెట్టుకున్న వారినుంచి ఎలాంటి స్పందనలేదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయకపోతే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రజకుల సత్తా ఏంటో చూపెడతామన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు బిసి సంక్షేమ అధికారిని మరియు మహబూబ్నగర్ పట్టణ ఏఈ గారిని కలిసి కరెంటు బిల్లుల గురించి మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగంబత్తి నర్సిములు,జిల్లా యూత్ కార్యదర్శి జలనీల మనోహర్,జిల్లా సలహాదారులు దిద్యాల మల్లేష్, పట్టణ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ ఆహ్వానపత్రికను అందజేసిన ప్రగతి నగర్ అల్లూరి విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు



శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 04 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ కు చెందిన అల్లూరి విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈనెల 6వ తేదీన జరిగే అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణకు హాజరు కావాలని ఆహ్వానపత్రికను అందజేశారు,ఈ కార్యక్రమంలోపి. వేణుగోపాల్ రాజు, సాయిరాజు, ఎస్. భాస్కర్ రాజు, ఎన్ శ్రీనివాస్ రాజు, కేవీ కృష్ణంరాజు, ప్రభాకర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



## దహన సంస్కారానికి ఆర్థిక సాయం అందజేసిన జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ నవంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో ఈరోజు ఉదయం చీపురీ జంగయ్య మరణించడం జరిగింది. ఈవిషయం స్థానిక యువ నాయకుడు చెవిటి విజయ్ కుమార్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి మరియు ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పలవెంకటేష్ వారి ఆత్మా కు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకోవడం జరిగింది. తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3000 రూపాయలను వారి యొక్క దహన సంస్కారానికి వారి యొక్క కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యులు జోగు రమేష్ యువ నాయకుడు చెవిటి విజయ్ కుమార్ వార్డు నెంబర్ ఎల్లయ్య మల్లేష్ శ్రీశైలం రాములు రమేష్ లక్ష్మయ్య సత్యనారాయణ వెంకటేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## దుండిగల్ పురపాలక సంఘం పరిధిలో స్థానిక కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ కలిసి పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన చైర్ పర్సన్ సుంకరి కృషవేణి క్రిష్ణ

దుండిగల్ మున్సిపల్ సర్కిల్, వార్త మిర్రర్ నవంబర్ 04 : దుండిగల్ పురపాలక సంఘం లోని డి పోచంపల్లి యందు 9 వ వార్డులో నూతనంగా 30 లక్షలతో చేపట్ట బోయే సి సి రోడ్ లకు స్థానిక 9వవార్డ్ కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీ తుడుము పద్మా రావు, మున్సిపల్ కమీషనర్ పి. భోగీశ్వర్లు, కోలా సాయిబాబా యాదవ్, పిఎసిసి డైరెక్టర్ ఏ వెంకటేష్ యాదవ్, గ్రామస్థులు కోలా మల్లేష్, రాజశేకర్ యాదవ్, కోలా రాము, పోతారం మల్లేష్, అనబోయిన శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## మర్రిచెట్టు తండాలో నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

దేవరకొండ నవంబర్ 04 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మర్రిచెట్టు తండాలో శుక్రవారం నాడు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ సివిల్ జడ్జి రవీందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గమని అన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే ఆయన తెలిపారు. మద్యం సేవించి బండి నడపవద్దని చిన్న పిల్లకు బండ్లు ఇవ్వటం ద్వారా రోడ్డు ప్రమాదం జరుగుతుంది అని అన్నారు. ఈసమావేశంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు రమ శంకర్ , సీనియర్ న్యాయవాది గౌరి శంకర్ ఉన్నారు . ఈకార్యక్రమంలో మైనంపల్లి స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్,మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్,ఉప సర్పంచ్ చిన్న నాయక్ ,న్యాయవాదులు ఉమ మహేష్. జగదీశ్వర్,రవి.కొర్ర రాంసింగ్ నాయక్,గణేష్, ఇద్దయ్య,వార్డు సభ్యులు, కో అప్షన్ సభ్యులు ,పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రదనోపాధ్యాయులు మల్లీశ్వరి,స్థానికులు కిషన్ బావోజో,పాండు గన్న,జైలాల్, జబ్బార్,శివ తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండలో బస్తీమే సవాల్ కపుల్ గేమ్‌షో

దేవరకొండ నవంబర్ 04 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో బస్తీమే సవాల్ కపుల్ గేమ్ షోను నిర్వహిస్తున్నరు. ఈ కార్యక్రమానికి సంంధించిన పోస్టర్ ను దేవరకొండ డీఎస్పీ నాగేశ్వరరావు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు యన్.వి.టి తో పోస్టర్ ను విడుదలచేసారు.. అనంతపురం వారు మాట్లాడుతూ ఇలాంటి గేమ్ షో మన దేవరకొండ లో నిర్వహించడం అనేది గొప్పవిషయమని తెలియజేశారు.

ఈ గేమ్ షోలో నాలుగు జంటలు ఉంటారని సెలక్షన్ కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలని, దేవరకొండ డివిజన్ మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అయన తెలిపారు. ఈ నెల 5వ తేదీనా దేవరకొండలో టిటిడి కల్యాణ మండపంలో అడిషన్ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఆసక్తి కలిగిన వారు ఈ సెల్ నెంబర్ 9951875242,9492012619 సంప్రదించాలని సూచించారు... ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వి.ఏస్ వాసు, తాళ్ల సురేష్, డాన్స్ మాస్టర్స్, రాక్ స్టార్ రమేష్, క్రాంతి, ఏడుకొండలు, శివ తదితరులు పాల్గొన్నారు...

## ఉప ఎన్నికలో గొప్ప విజయం రూపంలో బీఆర్ఎస్ కు పటిష్ట పునాదిరాయి వేసిన ప్రజలు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాచకొండ రవీంద్రచారి



యాదాద్రి వార్త మిర్రర్ : ఉద్యమ పార్టీగానే కాకుండా అభివృద్ధి సంక్షేమ పాలన సమాన ప్రాధాన్యం ఇచ్చే సీఎం కేసీఆర్ ద్వారా తెలంగాణ ఊపిరిగా కొనసాగుతున్నదని మునుగోడు సాక్షిగా మరొకసారి ఈ వాస్తవం నిరూపితం అయిందని మునుగోడు ఉప ఎన్నికల్లో గొప్ప విజయ రూపంలో టిఆర్ఎస్ కు ప్రతిష్ట పునాదిరాయి వేసిన మునుగోడు నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ మునుగోడు ఉప ఎన్నికల్లో కారు విజయం తథ్యమని అన్నారు రవీంద్ర చారి



## అనారోగ్యంతో మృతినీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లకట్ట తాండకు చెందిన జాంబ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో కుటుంబానికి 5000 వేల రూపాయలను అందజేసిన ఐక్యత ఫౌండేషన్ ఐక్యత చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. కార్యక్రమంలో గ్రామస్తులు నంద్యా నాయక్, మధు, రమేష్, రాజు, ఫౌండేషన్ సభ్యులు గణేష్,హసన్,షఫీ,పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఐక్యత పౌండేషన్

తలకొండపల్లివార్త మిర్రర్ నవంబర్ 4 : తలకొండపల్లి మండలం గౌరిపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల మరణించిన ఇమ్మరాసు రామయ్య గ్రామ సర్పంచి అనురాధ నరేందర్ గౌడ్ ఐక్యత ఫౌండేషన్ వాలంటీర్స్ కి తెలియజేయడం ద్వారా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వాళ్ల కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అతని భార్యకి ఇమ్మరాసు అంజమ్మ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్ వీరన్న పల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ మేక భరత్ రెడ్డి బోయ కిషన్ ఆర్ లక్ష్మణ్ మిన్నాల వినయ్, మాజీ ఎంపిటిసి బండారు లక్ష్మయ్య జల్లల అంజయ్య బొల్గం శివ బండారి వెంకటేష్ బండారు శ్రీను ఈమ్మరాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు



## టీ లవ్స్ ను ప్రారంభించిన ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 04 : ఈరోజు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ లోని సబ్ స్టేషన్ పక్కన గాయత్రి బ్యాంక్ కాలని రోడ్ లో నిర్వాహకులు నవీన్ నూతనంగా ఏర్పాటుచేసిన టీ లవ్స్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నాణ్యనతో కూడిన టీ అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ కాలని అధ్యక్షురాలు సరస్వతి,ప్రశాంత్ గౌడ్ పారంద స్వామి పురుషోత్తం ఎల్లయ్య రాజ్ కుమార్ యాదయ్య ఏసులు మేరీ పాల్గొన్నారు.



## కేస్లీ తండాలో సీ సీ రోడ్లు పనులను ప్రారంభించిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### యువతకు స్పోర్ట్స్ కిట్టు అందజేత ఐక్యత ఫౌండేషన్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని కేస్లితండాలో శుక్రవారం మాటఇచ్చినప్రకారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సీసీరోడ్డు పనులను సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్ నాయక్ తో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గత నెలలో తాండాలో పర్యటించినపుడు ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది సమస్యల్లో భాగంగా నూతన సీసీ రోడ్డు కు ఆ రోజున హామీ ఇవ్వడం జరిగింది. హామీ మేరకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించామని మాట ఇచ్చామంటే పనులు పూర్తి కావాల్సిందేనని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . తండాకు చెందిన యువకులకు స్పోర్ట్స్ కిట్ అందించారు . ఈ కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి సురేశ్ రెడ్డి శ్రీను నాయక్ రంగారెడ్డి ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ కొండల్ చంద్రశేఖర్ జగన్ మహేష్ నాయక్ రాహుల్ నాయక్ పాటు తదితరులున్నారు

# నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే మైనంపల్లి

### ప్రభుత్వ స్థలానికి కంచె ఏర్పాటు చేయాలి



వార్త మిర్రర్, మల్కాజ్గిరి : నియోజకవర్గ ప్రాంతాల్లోని అన్ని డివిజన్లలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. శుక్రవారంవినాయక డివిజన్ పరిధిలోని వినోభా నగర్,అంబేద్కర్ నగర్,కాకతీయ నగర్,తారకరం నగర్,చంద్రగిరి కాలని మతాలలో ప్రాంతాలలో కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు పనులను స్థానిక బిజెపి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, ఈఈ లక్ష్మణ్,డీఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరశురాం రెడ్డి,పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్,ఉపేందర్ రెడ్డి,రామూయాదవ్,డివిజన్ అధ్యక్షుడు, సూరి, ప్రభాకర్ రెడ్డి,మోహన్ రెడ్డి,సంతోష్ రాందాస్, బజార్ సాయి గౌడ్, బాలాకృష్ణ,పేపర్ శ్రీను,గడ్డం భాస్కర్, బాలరాజ్ యాదవ్,పిఎస్ శ్రీనివాస్,గంగాధరి క్రిష్ణ,సత్తయ్య,భాగ్యనంద్ రావు, వివిధ కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వాని స్థలానికి కంచె ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే మైనంపల్లి ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు తహసిల్దార్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తో కలిసి సైనిక్ పూరి టేలికమ్ కాలని ప్రభుత్వ స్థలం మరియు కోర్టు వెనకాల ఉన్నా ప్రభుత్వ స్థలం పరిశీలించి కబ్జాకు గురవుతుందని వెంటనే కంచె ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవ్వరు కబ్జా చేసిన సహించేది లేదని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గ్రామాల్లో సమస్యలపై పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఆయా గ్రామాల ప్రజలు

### దేవాలయాలలో తోపాటు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని రాచూరు తిమినోనిపల్లి రాచూరు తండాలలో పర్యటించిన రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తన ధ్యేయమని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు వెల్దండ మండల పరిధిలోని రాచూరు తిమినిపల్లి రాచూరు తండాలో శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచులు కొంగల్లా జయమ్మ పర్వతాలు యాదవ్ రామచంద్రారెడ్డితో కలిసిగ్రామంలో చైర్మన్ రాఘవేందర్ రెడ్డి పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన రాఘవేందర్ రెడ్డి ని ఆయా గ్రామాల ప్రజలు యువజన సంఘాలు ప్రజా ప్రతినిధులు మహిళలు గిరిజన సంఘాల నాయకులు వివిధ కుల సంఘాల పెద్దలు రాఘవేందర్ రెడ్డి ని కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు దేవాలయాలతోపాటు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామమూ అభివృద్ధి చెందేందుకు అన్ని విధాల కృషి చేస్తామని ప్రజలు ఐక్యంగా ఉండి అభివృద్ధిని సాధించుకోవాలని తెలిపారు రాచూర్ ప్రాథమిక పాఠశాలలో టీవీ అందిస్తామని గ్రామంలో ప్రతిష్టించిన గ్రామదేవతల ఆలయాలు నిర్మాణాలగాను యాభై వేల రూపాయల చొప్పున అందిస్తున్నట్లు ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ బెడ్డు నిర్మాణం రెండు లక్షలతో ఆలయ పూజారి నివాస గృహం ప్రయాణికుల సౌకర్యం కోసం బస్సు స్టాప్ వద్ద బెంచిల ఏర్పాటు యువకులకు స్పోర్ట్స్ కిట్ అందిస్తున్నామని రాచూరు తాండాలో ఆంజనేయస్వామి ఆలయానికి మూడు లక్షల రూపాయలు ముత్యాలమ్మ ఆలయానికి చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు అందిస్తున్నట్లు ప్రకటించారు తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహేష్ ఉండడానికి ఇల్లు లేకపోవడంతో ఇంటి నిర్మాణానికి సహాయపడతామని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు పాఠశాలకు బెంచీలు గ్రామ దేవతలు ఆలయాల అభివృద్ధి కోసం యాభై వేల రూపాయలను అందిస్తున్నట్లు రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు త్వరలోనే పనులు ప్రారంభించాలని సూచించారు గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుతి వెంకటయ్య ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి సురేష్ రెడ్డి రంగారెడ్డి వెంకట్రావు రాధాకిషన్ గౌడ్ మాజీ సర్పంచ్ యాదయ్య రామచంద్రయ్య హరి కిషన్ నాయక్ శ్రీశైలం నారాయణ నాయక్ రాజు యాదవ్ ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ కొండల్ చంద్రశేఖర్ జగన్ రాహుల్ నాయక్ మహేష్ తో పాటు తదితరులున్నారు

# 100 రోజుల మిర్యాలగూడ జిల్లా సాధన ఉద్యమం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు సాధన కోసం జరుగుతున్న ఉద్యమం ప్రారంభమై శుక్రవారంతో వంద రోజులు పూర్తయిన సందర్భంగా మిర్యాలగూడ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు 100 రోజుల ఆకారంలో నిలబడి జిల్లా ఏర్పాటు ఆకాంక్షను తెలియజేశారు. జిల్లాగా చేయాలని కోరుతూ మిర్యాలగూడ జిల్లా సాధన సమితి పేరుతో జూలై 27న ప్రారంభమైన ఉద్యమం ఇంకను కొనసాగుతూనే ఉన్నది. మొదట మిర్యాలగూడ,నాగార్జున సాగర్,హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని నాయకులతో మిర్యాలగూడ జిల్లా సాధన విషయమై సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యచరణను ప్రకటించాం. వంద రోజుల నుండి వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు జిల్లా కోసం కొనసాగిస్తూ ఉన్నారు. ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం,రాజకీయపక్షాలకు,ప్రజా ప్రతినిధులకు జిల్లా ఏర్పాటుకు సహకరించాలని విన్నవించడం జరిగింది. మరోవైపు విద్యార్థులు యువకులు నిరుద్యోగులకు జిల్లా ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజన సైతం వివరించడం జరిగింది. ప్రభుత్వం తక్షణం స్పందించి మిర్యాలగూడ జిల్లాగా చేయాలని జిల్లా సాధన సమితి నాయకులు చేగుండి మురళి యాదవ్ జ్వాలా వెంకటేశ్వర్లు కోరారు. ప్రభుత్వ స్పందించి జిల్లా ఏర్పాటును ప్రకటించకపోతే ఉద్యమాన్ని ఎన్ని రోజులు చేసేందుకు సిద్ధమే ఉన్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ గోంద్రా రాములు, గురువయ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చు: ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

వార్త మిర్రర్, యాదాద్రి : వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వడాయి గూడెం గ్రామానికి చెందిన కళ్ళెం సంపత్, సాగర్ లు యాదగిరిగుట్ట హైదరాబాద్ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ క్లబ్బు ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూడకుండా తమకు నైపుణ్యం ఉన్న రంగం ఎన్నుకొని వాటిలో రాణించాలని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొంది తే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు వడాయి గూడెం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ కుమార్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, కళ్ళెం కృష్ణ గౌడ్, బబ్బురి పోశెట్టి గౌడ్, ఎలా రాజేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం బస్టాండ్ లో బస్సు కోసం ఎదురుచూస్తున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**యాదాద్రి వార్త మిర్రర్ : ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఒక సాధారణ పౌరుడిగా బస్టాండ్ నిల్చుని బస్సు కోసం ఎదురుచూస్తున్న ఎమ్మెల్యే ఒక ఎమ్మెల్యేగా గెలిచిన నాయకుడు ఖరీదైన కార్లలో తిరగడాలు విమాన ప్రయాణాలు ఫారెన్ టూర్లు చేసే ఈ రోజుల్లో సాధారణంగా బస్సులో ప్రయాణం చేస్తున్న చూసి ప్రజాప్రతినిధులు మారకపోయినా కనీసం ఓటరైన మారి ఎలాంటి ప్రజాప్రతిని ఓట్లు వేయాలో తెలుసుకోవాలి.**





## మురికి కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్

దేవరకొండ నవంబర్ 04 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణం గాంధీ బజారులో రెండు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ మురికి కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సిహ్మ,మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల పరిశుభ్రతకు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ పట్టణ ప్రగతికి పెద్దపీట వేస్తుందని అన్నారు. గాంధీ బజారులో ఎన్నో సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తూ నూతనంగా చేపడుతున్న ఈ నిర్మాణంతో గాంధీ బజారు నూతన రూపురేఖలు సంతరించుకుంటాయని ఆశభావం వ్యక్తం చేశారు.



## సీఎం సహాయనిది చిక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలానికి సంబంధించిన నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కు లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 1) చంద్రయ్య జంగారెడ్డిపల్లి 18,500 2) వసంత శంకరకొండతాండ 36,000 .2) రాహుల్ మెడి గడ్డ తాండా 20,000 .3)జ్యోతి పల్లి తాండా 20,00 .4) మల్లీశ్వరి మెడి గడ్డ తాండా 40,000 ఈ కార్యక్రమంలో మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని చెన్నవేల్లి గ్రామానికి చెందిన దుబ్బ గిరయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన TRS పార్టీయువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి వెంటనే స్పందించి సంతాపం ప్రకటించి, అంత్యక్రియల ఖర్చుల నిమ్మత్తం5000రూపాయలు యువసేన నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధ వెంకట్రామిరెడ్డి, మాజీ MPTC రాజయ్య, మాజీ సర్పంచ్ నరసయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్టల రాములు, కిష్టారెడ్డి, రాఘవేందర్, ఎర్ర కృష్ణ, గ్రామస్తులు, తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరిస్తా

### రాజాపూర్ మండల కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్ బేగ్

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో సిసి కెమెరాల ఏర్పాటుకు రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మండల కో-ఆప్షన్ సభ్యులు మీర్జా అల్తాఫ్ బేగ్ ముందుకు వచ్చారు. రాజాపూర్ గ్రామ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి సూచన మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని అల్తాఫ్ బేగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి నరహరి, నాయకులు సత్తయ్య, వెంకట్రావు, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఉప తహసిల్దార్ భరత్, ఆస్పత్రి సిబ్బంది సమక్షంలో కెమెరాలను అందజేసేందుకు హామీ ఇచ్చినట్లు అల్తాఫ్ బేగ్ తెలిపారు.



## మున్నూరు కాపు సంఘానికి స్థలం కేటాయించిన రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల కేంద్రంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి శుక్రవారం మున్నూరు కాపు సంఘానికి కమిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## కోరుట్లలో ఈ రోజు 108,102, అంబులెన్స్ లో ఆకస్మిక తనిఖీ.

వార్త మిర్రర్, కోరుట్ల 04 : కోరుట్ల పట్టణంలో ఈరోజు 108, 102 అంబులెన్స్‌ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం ఈఎంఈ సంపత్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 వాహనంలోని అత్యవసర మందులు, పరికరాలు, రికార్డులను పరిశీలించారు. ఆక్సిజన్ ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అత్యవసర సమయంలో సమయానికి చేరుకోవాలన్నారు. 102 ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 102 సేవలను గర్భిణీలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో 108సిబ్బంది రాజేందర్, వినోద్, 102 రవి ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : పేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బడంగ్పేట్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి సుమారు 1000 మంది కార్యకర్తలు, నాయకులు, శంషాబాద్ నుండి పీపుల్ ప్లాజా వరకు జరిగిన యాత్రలో పాల్గొన్నారు. జాతీయ సమైక్యత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావం తెలుపుతూ రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ కి సాగనున్న పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహా రెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష



శ్రీనివాస్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, నాయకులు, పెద్దబావి వెంకటరెడ్డి, జంపన్న యాదవ్, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, భారీ, సమద్, అఫ్జల్, పాండురంగారెడ్డి, పులి గౌడ్, సుధాకర్ గౌడ్, సుబాన్ యాదవ్, సురేందర్ రెడ్డి, అమృత నాయుడు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల స్వర్ణకారుల రిలే నిరాహారదీక్షలు



వార్త మిర్రర్ కోరుట్ల,04 : కోరుట్ల స్వర్ణకారుల రిలే నిరాహార దీక్షలు 5 వ రోజుకు చేరుకుంది. బంగారు ఆభరణాలు అమ్మకాల్లో కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా కోరుట్ల పట్టణంలో స్వర్ణకార వ్యాపార కార్మిక యువజన సంఘాల ఆధ్వర్యంలో 5 వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జిల్లా నలుమూలల నుండి స్వర్ణ కారులు ,విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రిలే నిరాహారదీక్షలో పాల్గని సంఘీభావం తెలిపారు. స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇందూరి ప్రసాద్ మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా ఎంత వరకు అయినా పోరాడుతామని, రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలపై వెంటనే చర్యలు తీసుకొని స్వర్ణకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బెజ్జారపు చందు,వ్యాపార సంఘం అధ్యక్షుడు బెజ్జారపు పెద్దోళ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తొగిటి రమేష్ , కార్మిక యువజన సంఘం అధ్యక్షుడు దురిశెట్టి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి కలికోట రాజు ,స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు పబ్బోజి లక్ష్మీనారాయణ, కనపర్తి సత్తన్న ,కోరుట్ల స్వర్ణకార సంఘం సభ్యులు బెజ్జారపు శ్రీనివాస్, వెగ్యారపు రాము ,గిన్నెల విద్యాసాగర్ , మండలోజి శ్రీనివాస్,శ్రీరాముల శ్రీనివాస్ ,గిన్నెల శ్రీకాంత్ ,పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలకు కుర్చీలను పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 04 : కుత్బుల్లాపూర్ మరియు జీడిమెట్ల డివిజన్ ల లోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సిబ్బందికి కనీసం కుర్చీలు లేకపోవడంతో, ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కేకేఎం ట్రస్ట్ ద్వారా కుర్చీలను సమకూర్చి, ఈరోజు సదరు కుర్చీలను స్థానిక బీజేపీ నేతల ద్వారా సంబంధిత పాఠశాలలకు అందించే ఏర్పాట్లు చేసారు, బీజేపీ నేతలు స్వయంగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి బోధనా సిబ్బందికి కుర్చీలను అందచేశారు, ఈ కార్యక్రమంలో 131,132 డివిజన్ ల బీజేపీ నాయకులు నల్లా జయశంకర్ గౌడ్, రాజేశ్వర్ రావ్, కృష్ణ యాదవ్, నర్సింగ రావ్, మురళి, కిరణ్ యాదవ్, వీరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



# జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సమస్యలను త్వరగా పరిష్కరించండి



## బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

జీడిమెట్ల డివిజన్, వార్త మిర్రర్ నవంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెన్నెలగడ్డ లోని ఎన్నా చెరువులో దుర్వాసన వస్తుందని అక్కడ స్థానిక ప్రజలు తెలియజేయడంతో కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మంగతాయారు తో కలసి వెన్నెలగడ్డ ఎన్నాచెరువు ప్రాంతంలో పర్యటించి సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలను త్వరగా చేపట్టాలని మంగతాయారు ని మరియు జిహె.చ్.ఎం.సి సిబ్బందిని కోరిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి, ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కొరిమిళ్ళ సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, గోపికృష్ణ, ఉషాకిరణ్, మాధవరెడ్డి ,అంజయ్య, బాలరాజ్, కొమరయ్య, అనసూయమ్మ, నాగమణి లక్ష్మి ,విజయ, పద్మ,జ్యోతి,లతా, నరసమ్మ, మల్లారెడ్డి, కిట్టు,బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసి ఎలక్షన్ లో చేసిన వాగ్దానాలు అన్ని ఒకటొకటిగా పూర్తి చేస్తున్న చింతల్ 128 డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ

చింతల్ సర్కిల్, వార్త మిర్రర్ నవంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ పరిధిలోని రోడా మేస్త్రి నగర్ లో రూ 80 లక్షలతో జరుగుతున్న సిసి రోడ్ పనులను ఏఈ సంపత్, హెచ్ఎం డబ్ల్యూఎస్ మేనేజర్ రమ భారతి స్థానిక నాయకులతోకలిసి పరిశీలించిన చింతల్ 128 డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత జిహెచ్ఎంసి ఎలక్షన్ లో మేము చేసిన వాగ్దానాలు అన్ని ఒకటొకటిగా పూర్తి చేస్తున్నామని ప్రజలకు గుర్తు చేశారు అలాగే రోడ్డు పనులు నడిచే అన్ని వీధులు తిరుగుతూ మన గల్లీలు చాలా చిన్నగా ఉన్నాయి కనుక జిహెచ్ఎంసి వాళ్లు అరుగులన్నీ తీసేస్తున్నారు కాబట్టి మీరందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వహీద్ ఖురేషి,శేఖర్ రావు, శానవాజ్,అప్సర్,నిజాం,రాహుఫ్,ఖాదీర్, అబ్దుల్ బాసిత్, రహీం, గోవింద్, సలీం, ఇమ్రాన్,అన్వార్ తదితరులు పాల్గొన్నారు



## కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాలను కాపాడండి సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 04 : ఈ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ గాజులరామరం లోని ప్రభుత్వ భూముల కబ్జాలను పరిశీలించి వాటిని వెంటనే తొలగించాలని జారీ చేసిన అదేశాలను వెంటనే అమలుచేసి ప్రభుత్వ భూములను కాపాడాలని నేడు మండల రెవెన్యూ అధికారి సంజీవరావు ని అదే సమయంలో ఆర్ డి ఓ మల్లయ్య రావడంతో వారికి కూడా చెప్పడం జరిగింది, ఇదే సమయంలో గాజులరామరంకు చెందిన ప్రజలు తాము రాయి కొట్టుకొని ఉంటున్నామని మేము గుడిసెలు వేసుకుంటుంటే అక్కడికి కొంతమంది కబ్జాదారులు వచ్చి బెదిరిస్తున్నారని,గతంలో ప్రజల ఆధార్ కార్డ్ లు తీసుకొని గాజులరామరంలోని ప్రభుత్వ భూమిలో పట్టాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారని ఎమ్ ఆర్ ఓకు అక్కడికే వెళ్లిన స్థానిక సీపీఐ నాయకత్వం కు తెలపడం జరిగింది, ఈ విషయం సీపీఐ నాయకులకూ తెల్సిందని భయపడ్డ భూకబ్జాదారులు వారి అనుయాయులతో ప్రజలను తీసుకువెళ్లడం జరిగింది ఇలాంటి చీకటి కోణాల విషయాలు రానున్న రోజుల్లో ఎన్ని ఉంటాయో అని కాబట్టీ ఈ విషయాన్ని నాన్చకుండా మరికొంత పేద ప్రజలు మోసపోకుండా వెంటనే కలెక్టర్ ఆదేశాలను అమలుచేయాలని అన్నారు, లేనిపక్షంలో సీపీఐ గా పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరనాథ్,మండల నాయకులు రాములు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పారాచూట్ పనిచేయలేదు!

‘జాను’ షూటింగ్ సమయంలో స్కైడైవింగ్ ఫెయిల్ కావడం వల్ల తాను తీవ్రమైన ప్రమాదానికి గురయ్యానని, కోలుకోవడానికి రెండున్నరేళ్లు పట్టిందని చెప్పారు హీరో శర్వానంద్. బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న ‘అన్‌స్టాపబుల్’ షోలో పాల్గొన్న ఆయన నాటి ప్రమాదాన్ని గుర్తుతెచ్చుకొని భావోద్వేగానికి గురయ్యారు. “జాను’ సినిమాలో ‘లైఫ్ ఆఫ్ రామ్’ పాట షూటింగ్ కోసం స్కై డైవింగ్ చేయాల్సి వచ్చింది. అందుకోసం ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నా. దాదాపు 15000 అడుగుల ఎత్తులో ఫ్లైట్ నుంచి దూకాలి. నా దురదృష్టం కొద్దీ కిందకు ల్యాండ్ అవుతున్న సమయంలో పారాచూట్ సరిగ్గా పనిచేయలేదు. దాంతో బలంగా కింద పడ్డాను. కుడి భుజానికి, కాలికి గాయాలయ్యాయి. సర్జరీ చేసి ప్లేట్స్ వేశారు. ఆ ప్రమాదం నుంచి సాధారణ జీవితంలోకి రావడానికి నాకు రెండున్నరేళ్ల సమయం పట్టింది. హాస్పిటల్‌లో ఉన్నప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు ఇచ్చిన ధైర్యంతో త్వరగా కోలుకోగలిగా. ఆ భయానక సంఘటనను నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను’ అని శర్వానంద్ చెప్పారు. ఆయన నటించిన ‘ఒకే ఒక జీవితం’ సెప్టెంబర్‌లో విడుదలై ప్రేక్షకుల ప్రశంసలందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా విజయాన్ని సాధించింది.





## రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటాం ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన దుండిగల్ ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ

దుండిగల్, వార్త మిర్రర్ నవంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ శ్రీరామ్ నగర్ వద్ద లారీ వేగంగా దూసుకువచ్చి స్కూల్ బస్సును దీకొనడంతో విద్యార్థులకు, ఓ విద్యార్థిని తల్లికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న దుండిగల్ మున్సిపల్ ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణికృష్ణ ఈరోజు గాయాలకు గురైన వారిని పరామర్శించారు. అనంతరం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమావేశమై ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ బోగేశ్వర్లు, వైస్ ఛైర్మన్ పద్మారావు, శంభీపూర్ కృష్ణ, కౌన్సిలర్లు భరత్, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, సీఐలు రమణారెడ్డి, చంద్రశేఖర్, ఎస్సై రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన దుండిగల్ మున్సిపల్ ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ

దుండిగల్, వార్త మిర్రర్ నవంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని 24 మంది లబ్దిదారులకు ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణి క్రిష్ణ మున్సిపల్ సమావేశ మందిరంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు, అనంతరం ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణి క్రిష్ణ మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకాన్ని తెచ్చారన్నారు, ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ తుడుము పద్మారావు, గండిమైసమ్మ మండలం తాసిల్దార్ పద్మప్రియ, శంభీపూర్ కృష్ణ, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## తెరాస పార్టీ మీడియా కోఆర్డినేటర్ చంద్రసేన కు నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు శంభీపూర్‌కృష్ణ

బాచుపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 04 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి 19వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ చంద్ర సేన బాచుపల్లి చౌరస్తాలో లారీ డీకొట్టాడంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న శంభీపూర్ కృష్ణ ఈరోజు చంద్రసేన మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు,అతని కుటుంబ సభ్యులను కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ తో కలిసి పరామర్శించారు, ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సలీం, ఎన్ఎంసీ పార్టీ ప్రధాన కార్యదర్శి దూసకంటి వెంకటేష్, మాజీ ఎంపిటిసి సత్తన్న, మాజీ వార్డ్ నెంబర్ మహేందర్, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముద్విన్‌లో ఇసుక మాఫియా.. పట్టించుకోని అధికారులు

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 4 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో కోనాపూర్ రోడ్డు నుంచి ముద్వేన్ వెళ్లే దారిలో లెఫ్ట్ సైడ్ దారిలో వాగులో 8 కి పైగా ఇసుక ఫిల్టర్ తో ఇసుక దందా నడిపిస్తున్న గ్యాంగ్ వారిని ఎవరు అడగలేదని అడ్డగోలుగా భూమిని చీలుస్తూ జెసిబి లతో తవ్వుతూ మట్టిని ఇసుకగా చేసి టాక్టర్లతో రాత్రనక పగలనక ఇసుక దందా దందా చేస్తున్నారు అధికారులకు తెలిసిన పట్టీ పట్టనట్టుగా ఉంటున్నట్టు సమాచారం భూములను తవ్వుతూ పాడు చేస్తున్న గ్యాంగుని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు

## కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ స్వర్గీయ కె.ఎం.పాండు 4 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనండి: ఎమ్మెల్యే కె.ఎం వివేకానంద



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ 05.11.2022 ఉదయం 9:00 గంటలకు ఎమ్మెల్యే కె.ఎం వివేకానంద తండ్రి కుత్బుల్లాపూర్ నియజకవర్గ రాజకీయ పితామహుడు మాజీ మున్సిపల్ ఛైర్మన్ కీర్తిశేషులు కె.ఎం. పాండు నాలుగవ వర్ధంతి సందర్భంగా చింతల్ లోని బాపు ఘాట్ వద్ద 4 వ వర్ధంతి కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే యం వివేకానంద్.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించి టిఆర్ఎస్

### ఎన్నికల ముందు నిధుల విడుదల.. మునుగోడులో ఎన్నికల కమీషన్ విఫలం.

### బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



చౌటుప్పల్, వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా అధికార టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి దొడ్డి దారిన ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేశారని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.మునుగోడులో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా ప్రభుత్వం నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తూ రాజ్యాంగ విరుద్దంగా వ్యవహరించి ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రవర్తించారని తెలిపారు.ఎన్నికల్లో 170 కోట్ల మద్యం పంచారని,వందలకోట్ల డబ్బు పంచారని పేర్కొన్నారు. ప్రజలు బహిరంగంగా ఓటుకు ఐదు వేలు పంచుతున్నారని చెబుతుంటే,కుటుంబానికి 45 వేలు పంచినట్లు కథనాలు వచ్చినా ఎన్నికల కమిషన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఎన్నికల కమీషన్,అధికారులు,పోలీసులు ప్రభుత్వానికి మద్దతు తెలిపారని ఆరోపించారు. స్థానికేతరులు వెళ్లాలని తెలిపినా,టిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలు మాత్రం ఇక్కడే ఉన్నా పోలీసులు పట్టించుకోలేదన్నారు.ఓట్ల రోజు కూడా టిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు రోడ్ల మీద ప్రచారం చేశారని గుర్తుచేశారు.అంతేకాకుండా డిఎస్పి,టి ఎమ్మార్పిఎస్ వంటి ముసుగు సంస్థలను పెట్టి ఏనుగుకు ఓటేయద్దని ప్రచారం చేశారన్నారు. బిఎస్పి కార్యకర్తలను,ఏజెంట్లను అడుగడుగునా అడ్డుకున్నారని,బెదిరింపులకు పాల్పడ్డారని,రాత్రి కూడా ఓటింగ్ నిర్వహించారని మండిపడ్డారు. డబ్బు రాలేదని ఓటుకు దూరమయ్యే దుర్మార్గ పరిస్థితులకు ప్రజలను నెట్టివేశారని పేర్కొన్నారు. నారాయణపూర్ మండల పార్టీ నాయకులు వెంకటయ్య తండ్రి మరణించగా,అంత్యక్రియల్లో పాల్గొన్న అనంతరం చౌటుప్పల్ లోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మునుగోడు ప్రజలు బిఎస్పిని ఆదరించినందుకు పాదాభివందనాలు తెలిపారు.మునుగోడు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. బిజెపి,టిఆర్ఎస్ పార్టీల రాజ్యాంగ విరుద్దమైన చర్యలను ప్రజలకు వివరిస్తామన్నారు.ఎన్నికల కమీషన్ కు కూడా నివేదిస్తామన్నారు.బిసి బిడ్డను ఓడించేందుకు అన్ని ఆధిపత్య పార్టీలు ఏకమయ్యాయన్నారు.ఈవిఎంలలో ఏనుగు గుర్తు కలర్ ఫుల్ గా కనబడకుండా కుట్రలు చేశారని పేర్కొన్నారు. బిఎస్పి పార్టీ మాత్రమే మాయావతి ఆదేశాల మేరకు రాజ్యాంగ బద్దంగా నడుచుకున్నామని తెలిపారు.మునుగోడు ప్రజలు ఏ ఫలితం ఇచ్చినా సంతోషంగా స్వీకరిస్తామన్నారు. బిఎస్పి మునుగోడు అభ్యర్థి శంకరాచారి మాట్లాడుతూ,రేపు ఎన్నికల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.బిఎస్పి వల్లనే సోలిపురం బ్రిడ్జి,మునుగోడు పాఠశాల బోర్డు,పద్మశాలీలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పారని గుర్తుచేశారు.బిఎస్పి ప్రజల్లోకి వేగంగా వ్యాప్తి చెందిందన్నారు.ఇక మీదట కూడా ప్రజల కోసం,మునుగోడు అభివృద్ధి కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు,రాష్ట్ర మహిళా నాయకురాలు నర్ర నిర్మల,నియోజకవర్గ నాయకురాలు కత్తుల పద్మయాదవ్,మండల నాయకులు సుభాష్,పరమేష్,నర్సింహ,రాము,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## మంగంపేట్ నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయాన్ని పరిశీలించిన వైస్ ఎంపిపి గంగు రమేష్

మంగంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 04 : మంగంపేట్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ పనులను పరిశీలించిన అనంతరం వైస్ ఎంపిపి గంగు రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అందరి సహకారంతో దేవాలయ నిర్మాణం హనుమాన్ ఆశీస్సులతో త్వరలోనే గ్రామ ప్రజలందరికీ సమక్షంలో ప్రారంభోత్సవం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మంగంపేట్ గ్రామ పంచాయితీ కో ఆప్షన్ మెంబర్ మాచబోయిన శ్రీకాంత్ తదితరులు.



# అభాగ్యులకు ఆపన్నహస్తం కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



ఐడిఏ బొల్లారం, వార్త మిర్రర్ నవంబర్ 04 : అభాగ్యులకు ఆపన్నహస్తం అందజేస్తూ ఆదర్శం గా నిలుస్తున్న బొల్లారం మున్సిపల్ కి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, సామాజిక వెత్త, మానవతావాది బీజెపి సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి శుక్రవారం పోచమ్మ బస్తీలో ఉండే ధర్మేందర్ పాండే బీహార్ రాష్ట్రం నుంచి జీవనోపాధి వలస వచ్చిన ధర్మేందర్ పాండే ఆరోగ్యం బాగాలేదు నాకు భార్య పిల్లలు అమ్మానాన్న ఎవరు లేరు నాకు ఏదైనా సాయం చేయమని కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కాళ్ళ మీద పడడం జరిగింది ఆనంద్ కృష్ణారెడ్డి చలించిపోయి హాస్పిటల్ కి అతని సొంత కారులో తీసుకెళ్లి చికిత్స చేపిస్తున్నాడు, బాధితుడు ధర్మేందర్ పాండే మీ మేలు ఎప్పుడు మర్చిపోలేని అన్నారు, నేను రాజకీయాలకు వచ్చిందే మీలాంటి వారికి కుటుంబ సభ్యుడిగా నేనుంటాను పేదలను ఆదుకోవడానికి కోసమని అతనికి ఓదారుస్తూ ఏం కాదు నువ్వు మంచిగా ట్రీట్మెంట్ చేసుకొని మళ్ళీ వచ్చి సంతోషంగా మాతో తిరుగుతావని అతనికి భరోసా చెప్పిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి.

# వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

### ఎండి. జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి



భువనగిరి,నవంబర్4 వార్త మిర్రర్ జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలల్లో మార్కెట్ యార్డులలో వరిధాన్యం 25 రోజుల క్రింద పోయడం జరిగింది.కొన్ని ప్రాంతాలలో కొనుగోలు ప్రారంభమైన అనేక ప్రాంతాలలో కొనుగోలు ఇప్పటివరకు ప్రారంభం కాలేదని ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రం సుందరయ్య భవన్లో శుక్రవారం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అధ్యక్షతన జరిగిన సెంటర్ నాయకుల, సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాలలో రైతులు కష్టపడి పండించిన పంటను కోసి అమ్మడం కోసం మార్కెట్ యార్డులో గత 25 రోజుల క్రింద మార్కెట్ లో పోయడం జరిగింది. వాతావరణం ఎప్పుడు ఎలా ఉంటుందో అర్థం కాని పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే కొనుగోలును ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో కొనుగోలు ప్రారంభించిన వేగంగా కొనుగోలు జరగడంలేదని దానికి సరిపడా హమాలీలను పెంచాలని వారు అన్నారు, ఇంకా జిల్లావ్యాప్తంగా చాలా గ్రామాలలో ధాన్యం మార్కెట్ యార్డులలోకి చేరిన కొనుగోలు ప్రారంభించలేదని దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి ఇంకా ప్రారంభం కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, నాయకులు గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, వడ్డేబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన్‌టైం ఇన్వెస్ట్‌మెంట్.. కనీస పెన్షన్ రూ.1000 ఎల్ఐసీ సరళ్ పెన్షన్ యోజన బెనిఫిట్స్




40 ఏండ్ల నుంచి 80 ఏండ్ల లోపు వయస్సు గల వారి కోసం భారతీయ జీవిత బీమా సంస్థ (%ూ×జ%) పెన్షన్ స్కీమ్ అందుబాటులోకి తెచ్చింది. సరళ్ పెన్షన్ యోజన పేరిట తీసుకొచ్చిన ఈ బీమా పథకంలో పలు బెనిఫిట్లు ఉన్నాయి. ఒక్కసారి పెట్టుబడి పెడితే చాలు.. జీవిత కాలం అంతా బీమా పాలసీ దారు.. అటుపై నామినీ, వారసులు పెట్టుబడి మొత్తం పొందొచ్చు.40 ఏండ్లు దాటిన వారు పెట్టుబడి పెట్టిన వెంటనే పెన్షన్ పొందొచ్చు. కనీస ఫించను రూ.1000 నుంచి ప్రారంభం అవుతుంది. గరిష్ట పరిమితేమీ లేదు. ఇమిడియెట్ యాన్యుటీ క్యాటగిరీలోకి వచ్చే ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పథకం కొనుగోలు చేసినప్పుడే ఎంత పెన్షన్ వస్తుందో తెలుసుకోవచ్చు.సరళ్ పెన్షన్ స్కీమ్ కింద రెండు ఆప్షన్లు ఉన్నాయి. మొదటి ఆప్షన్ ఎంచుకుంటే పాలసీదారు జీవితాంతం పెన్షన్ పొందొచ్చు. ఆయన తర్వాత పూర్తి మొత్తం పెట్టుబడి నామినీకి చెల్లిస్తారు. రెండో ఆప్షన్‌లో ఉమ్మడిగా తీసుకునే జాయింట్ లైఫ్ ఆప్షన్ కింద పాలసీదారుకు.. తదనంతరం వారి జీవిత భాగస్వామికి పెన్షన్ లభిస్తుంది. భార్యాభర్తలిద్దరూ మరణించాక వారి వారసులకు పెట్టుబడి మొత్తం చెల్లిస్తారు. పాలసీదారులు ఒకసారి స్కీమ్ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత మార్చడానికి వీల్లేదు.40 ఏండ్లు దాటిన వారు ఈ పెన్షన్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టొచ్చు. 80 ఏండ్ల లోపు వారూ ఈ పాలసీలో చేరొచ్చు. నెలకు కనిష్టంగా రూ.1000 చొప్పున పెన్షన్ పొందేలా.. సంవత్సరానికి రూ.12 వేల పెన్షన్ వచ్చేలా యాన్యుటీ పాలసీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికి ఎటువంటి లిమిట్ లేదు.60 ఏండ్ల ప్రవీణ్ కుమార్‌ఎల్ఐసీ సరళ్ పెన్షన్ యోజన స్కీమ్‌లో తొలి ఆప్షన్ ఎంచుకుని రూ.10 లక్షలు ఇన్వెస్ట్‌మెంట్ చేశాడనుకుందాం.. అలా చేస్తే ఏటా రూ.58,590 ఫించను వస్తుంది. అతడి భార్య లలితా కుమారితో కలిసి రెండో ఆప్షన్ ఎంచుకున్నట్లయితే రూ.58,250 పెన్షన్ పొందుతారు. ఫస్ట్ ఆప్షన్ ప్రకారం జీవితం అంతా పెన్షన్ పొందిన పాలసీదారుడు మరణించిన తర్వాత పూర్తి మొత్తం నామినీలకు చెల్లిస్తారు. రెండో ఆప్షన్ కింద పాలసీదారులు మరణిస్తే వారి జీవిత భాగస్వాములకు.. భార్యాభర్తల ఇద్దరి తదనంతరం వారి వారసులకు మొత్తం పెట్టుబడి పే చేస్తారు.ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద (యాన్యుటీ) బీమా పాలసీ తీసుకున్న వ్యక్తి, ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు, ప్రత్యేకించి ఆ వ్యక్తిపై ఆధార పడిన వారు తీవ్ర అనారోగ్యానికి గురి కావచ్చు. అటువంటప్పుడు ఈ పెన్షన్ స్కీమ్‌లో చేరిన ఆరు నెలల తర్వాత బీమా బాండ్ స్వాధీనం చేయడానికి కొన్ని రూల్స్ అనుమతిస్తాయి. స్కీమ్‌లో చేరిన ఆరు నెలల తర్వాత కొంత లోన్ ఫెసిలిటీ కూడా ఎల్ఐసీ కల్పిస్తోంది. యాన్యుటీ బాండ్‌గా పరిగణిస్తున్న ఈ సరళ్ పెన్షన్ యోజన బీమా పాలసీని ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వారికి ఎల్ఐసీ ప్రత్యేక ప్రోత్సాహం ప్రకటించింది.



## నాగశౌర్య కొత్త చిత్రం



యువహీరో నాగశౌర్య తన కొత్త చిత్రాన్ని ప్రకటించారు. ఎస్.ఎస్. అరుణాచలం దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని వైష్ణవి ఫిల్మ్స్ సంస్థ నిర్మించనుంది. ఈ సినిమాకు హారిస్ జయరాజ్ సంగీతాన్నందించనున్నారు. 'త్వరలో షూటింగ్ ప్రారంభిస్తాం. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ప్రముఖ నటీనటులతో పాటు అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమాలో భాగమవుతారు. నాగశౌర్య పాత్ర కూడా కొత్త పంథాలో ఉంటుంది' అని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: వెట్రి పళనిసామి, సంగీతం: హారిస్ జయరాజ్, నిర్మాతలు: శ్రీనివాసరావు చింతలపూడి, విజయ్‌కుమార్, అశోక్‌కుమార్, రచన-దర్శకత్వం: ఎస్.ఎస్.అరుణాచలం.



## వీరయ్యతో హుషారుగా..

ప్రత్యేక గీతాల్లో తన అందచందాల ప్రదర్శనతో యువతరంలో మంచి క్రేజ్ సంపాదించుకుంది బాలీవుడ్ భామ ఊర్వశి రౌటేలా. తాజాగా ఈ సుందరి.. చిరంజీవి నటిస్తున్న 'వాల్తేర్ వీరయ్య' చిత్రంలో ఐటెంసాంగ్‌లో నర్తించింది. ఇటీవలే భారీ సెట్‌లో ఈ స్పెషల్‌సాంగ్‌ను చిత్రీకరించారు. హుషారెత్తించే మాస్‌బీట్‌తో దేవిశ్రీప్రసాద్ కంపోజ్ చేసిన ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. బాలీవుడ్‌లో పలు ఐటెం గీతాల్లో మెరిసిన ఊర్వశి రౌటేలా తొలిసారి తెలుగులో చేస్తున్న స్పెషల్ సాంగ్ ఇదని చిత్రబృందం పేర్కొంది. విశాఖపట్నం నేపథ్యంలో మాస్ ఎంటర్‌టైనర్‌గా 'వాల్తేర్ వీరయ్య' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శృతిహాసన్ కథానాయిక. రవితేజ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

## 'ఖుషి' కాస్త ఆలస్యం..

విజయ్‌దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న 'ఖుషి' చిత్రం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురావాల్సి ఉంది. ఇటీవల నాయిక సమంత అనారోగ్యం బారిన పడి చికిత్స తీసుకుంటున్నందున షూటింగ్‌కు బ్రేక్ పడింది. దాంతో సినిమా విడుదల రెండు నెలలు ఆలస్యం కానుందని తెలిసింది. ఇదే విషయాన్ని విజయ్ దేవరకొండ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'అరవైశాతం చిత్రీకరణ పూర్తయింది. డిసెంబర్‌లో రిలీజ్ ప్లాన్ చేశాం. అనివార్య కారణాల వల్ల ఫిబ్రవరిలో విడుదల చేయాలనే ఆలోచనతో ఉన్నాం' అని విజయ్ దేవరకొండ చెప్పారు. కశ్మీర్ నేపథ్య ప్రేమ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నది.

## నచ్చిన అమ్మాయి కోసం

యువ హీరో ఉదయ్‌శంకర్ నటిస్తున్న తాజా చిత్రం 'నచ్చింది గర్ల్‌ఫ్రెండూ'. జెన్నీ కథానాయిక. గురు పవన్ దర్శకుడు. ఆర్. సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. ఈ నెల 11న చిత్రం విడుదల కానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శుక్రవారం ప్రముఖ కథానాయకుడు వెంకటేష్ విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'వెంకటేష్ గారు మా ట్రైలర్‌ను విడుదల చేయడం ఆనందంగా వుంది. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా చిత్రంలో వుంటాయి. ఒకే రోజు జరిగే కథ ఇది. హీరో ఉదయ్‌శంకర్‌కు ఈ చిత్రం మంచి పేరు తెచ్చిపెడుతుంది' అన్నారు. మధునందన్, పృథ్వీరాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: గిఫ్టన్.



## సల్మాన్‌ఖాన్‌తో నటిస్తే కెరీర్ ఉండదన్నారుః సోనాక్షి సిన్హా

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌తో మొదటి సినిమా చేసే అవకాశం రావాలేగానీ ఎవరైనా ఎగిరి గంతేస్తారు. సోనాక్షి సిన్హా కూడా అలానే సంబరపడిందట. కానీ, ఆమెకు చాలామంది సల్మాన్ గురించి చెడుగా చెప్పారట. ఆమె నటించిన కొత్త సినిమా 'డబుల్ ఎక్స్‌ఎల్' సినిమా ఈ రోజే (నవంబర్ 4) విడుదల అయింది. ఈ సందర్భంగా 'బాలీవుడ్ బబుల్' అనే వెబ్‌సైట్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను సినిమాల్లోకి అడుగుపెట్టిన తొలి రోజుల్ని గుర్తుచేసుకుంది సోనాక్షి. 'సల్మాన్ ఖాన్ సరసన మొదటి సినిమా చేసినవాళ్లకు కెరీర్ ఎక్కువ రోజులు ఉండదు. నీ విషయంలోనూ అదే జరగుతుంది చూడు అని చాలామంది నన్ను భయపెట్టారు. కొత్తగా ఇండస్ట్రీలోకి వస్తున్న వాళ్లకు అలా చెప్పడం చాలా బాధాకరమైన విషయం. అయితే, వాళ్ల మాటలేవీ పట్టించుకోకుండా నా పనిమీద దృష్టి పెట్టాను' అని బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన తనకు తొలి రోజులను గుర్తుచేసుకుంది సోనాక్షి సిన్హా. కెరీర్ ప్రారంభంలో ఇలాంటి మాటలు చాలా విన్నానని చెప్పింది సోనాక్షి.

### దబాంగ్ సిరీస్‌తో పాపులర్

హిందీలో 2010లో వచ్చిన దబాంగ్ సినిమాలో సల్మాన్‌కి జోడీగా నటించింది సోనాక్షి సిన్హా. అభినవ్ సింగ్ కశ్యప దర్శకత్వం వహించిన ఈ మూవీలో సల్మాన్ పోలీస్ గెటప్‌లో చుల్‌బుల్ పాండేగా అభిమానుల్ని ఎంటర్‌టైన్ చేశాడు. యాక్షన్, కామెడీ జానర్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టింది. దాంతో, దబాంగ్ 2లోనూ సోనాక్షిని హీరోయిన్‌గా తీసుకున్నారు. హుమా ఖురేషీతో కలిసి ఆమె నటించిన డబుల్ ఎక్సెల్ సినిమాలో టీమిండియా క్రికెటర్ శిఖర్ ధావన్ అతిథి పాత్రలో కనిపించాడు.





## సమంత తప్పకుండా కోలుకుంటారు

'సమంత చాలా అంకితభావం వున్న నటి. పాత్ర కోసం ఎంతో హార్డ్ వర్క్‌చేస్తారు. వర్క్ విషయంలో చాలా ప్రొఫెషనల్‌గా వుంటారు. ఎప్పుడూ తాను 'మయోసైటిస్'తో పోరాటం చేస్తున్నానని చెప్పలేదు. ఆమె పోస్ట్ చూసి ఎంతో బాధపడ్డాను. తప్పకుండా ఆమె పూర్తి ఆరోగ్యంతో అతిత్వరలో మన ముందుకు వస్తారు' అన్నారు నటుడు ఉన్నిముకుందన్. సమంత టైటిల్ పాత్రలో నటిస్తున్న 'యశోద' సినిమాలో ఆయన ఓ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. హరి, హరీష్ దర్శకత్వంలో శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 11న విడుదల కానుంది. ఉన్ని ముకుందన్ మాట్లాడుతూ "యశోద' కథ వినగానే వెంటనే ఓకే చెప్పాను. మంచి సినిమా తీశాం. సరోగసి నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. సరోగసి అనేది చెప్పడం సులభమే కానీ.. అదొక ఎమోషనల్ జర్నీ. ఈజీగా దానిపై కామెంట్ చేయకూడదు. సైంటిఫిక్‌గా చూస్తే మిరాకిల్. పురాణాల్లో మనం అటువంటి వాటి గురించి విన్నాం. ఈ చిత్రంలో సమంతతో కలిసి నటించడం ఆనందంగా వుంది. ఈ చిత్రంలో ఆమె ఎమోషనల్ సీన్స్‌తో పాటు యాక్షన్ ఎపిపోడ్స్ బాగా చేశారు. తప్పకుండా 'యశోద' చిత్రం నాకు కూడా మంచి గుర్తింపును తెస్తుంది' అన్నారు.

## డివిలియర్స్‌తో రిషబ్..

### కాంతార ప్రమోషన్ వీడియో చూశారా..?

ఇటీవల విడుదలైన కన్నడ చిత్రం 'కాంతార' దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. డివోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతూ అన్ని భాషల్లో భారీ వసూళ్లను రాబడుతోంది. కేజీఎఫ్ తర్వాత కన్నడ ఇండస్ట్రీ నుంచి విడుదలై టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ సినిమాకి దేశవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా నటుడు రిషబ్ శెట్టి వివిధ రాష్ట్రాల్లో సక్సెస్ టూర్లు చేస్తూ.. ఈ సినిమాని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా రిషబ్ శెట్టి బెంగళూరులో చిత్ర ప్రచారంలో బిజీగా ఉన్నారు. అక్కడున్న దక్షిణాఫ్రికా లెజెండరీ క్రికెటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆటగాడు ఏబీ డివిలియర్స్‌ను కలిశారు. మిస్టర్ 360గా పేరున్న ఏబీ డివిలియర్స్ ఇప్పుడు కాంతార ప్రొమోషన్స్‌కు తన వంతు చేయి కలిపాడు. కాంతార సినిమాకు ఎలివేషన్ ఇస్తూ.. సినిమాలో బాగా పాపులర్ అయిన సౌండ్‌ను రిషబ్‌తో కలిసి రీక్రియేట్ చేసేందుకు ప్రయత్నించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను రిషబ్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశాడు. ఇది చూసిన నెటిజన్లు లైక్స్, కామెంట్స్‌తో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. యాక్షన్ మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో కేజీఎఫ్ ఫేం హొంబలే ఫిలింస్ బ్యానర్‌లో విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో లీడ్ రోల్ పోషించిన ఈ మూవీ సెప్టెంబర్ 30న మాతృక భాష కన్నడలో విడుదలైన విషయం తెలిసిందే. అక్టోబర్ 15న తెలుగులో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038